డివైడర్‌ను ఢీకొని వ్యక్తి మృతి

అంజనేయులు(ఫైల్)

చర్లపల్లి, మార్చి 3 : ప్రమాదవశాత్తు డివైడర్‌ను ఢీకొని ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన కుషాయిగూడ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం నాగర్‌కర్నూల్ జిల్లా తాడూరు మండలానికి చెందిన లింగరపు అంజనేయులు గౌడ్(31) బ్రతుకుదెరువు కోసం బోడుప్పల్‌కు వచ్చి తన కుటుంబ సభ్యులతో కలిసి నివాసముంటున్నాడు. కాగా ఆదివారం రాత్రి అంజనేయులుగౌడ్ తన ద్విచక్ర వాహనం నెంబర్ టీజీ 08ఏజే 660పై యాప్రాల్‌లో నివాసముండే తన స్నేహితుడికి ఇంటికి పంక్షన్‌కు వెళ్లి తిరిగి వస్తుండగా ప్రమాదవశాత్తు డివైడర్‌కు ఢీకొనడంతో తలకు తీవ్ర గాయమై అక్కడికక్కడే మృతి చెందాడు. సంఘటన వివరాలు తెలుసుకున్న పోలీసులు మృతదేహాన్ని స్వాధీనం చేసుకొని పోస్టుమార్టం నిమిత్తం వైద్యశాలకు తరలించారు.

భర్తే హత్య చేశాడంటూ..

అనురాధ (ఫైల్)

ఘట్‌కేసర్, మార్చి 3: ఆలుమగల తగాదాలో జరిగిన ఘర్షణలో గాయపడి చికిత్స పొందుతున్న వివాహిత మరణానికి ఆమె భర్తే కారణమంటూ పోలీసులకు ఫిర్యాదు అందింది. ఘట్‌కేసర్ పోలీస్ ఇన్‌స్పెక్టర్ పరశురాం తెలిపిన వివరాల మేరకు ఎదులాబాద్ గ్రామానికి చెందిన ఎదుగని శ్రీనివాస్ అనురాధ(52) భార్యాభర్తలు వీరికి కుమార్తె మానస, కుమారుడు పూర్ణచందర్ సంతానం ఉండగా 5 సంవత్సరాల క్రితం కుమారుడు రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. శ్రీనివాస్ మద్యానికి బానిసై ఏ పనులూ చేయకుండా ఉండటంతో భార్య అనురాధ క్యాటరింగ్‌పనులు చేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నది. కాగా గత కొంతకాలంగా భార్యపై అనుమానం పెంచుకొన్న శ్రీనివాస్ నిత్యం గొడవలు పడుతుండేవాడు. గత నెల 28న భార్యతో గొడవ పడి కొట్టడంతో తలకు తీవ్ర గాయాలు అయ్యాయి. మరుసటి రోజు ఘట్‌కేసర్ లోని ప్రభుత్వ దవాఖాన కు తరలించగా పరిస్థితి విషమంగా ఉండటంతో నగరంలోని గాంధీ దవాఖానకు తర లించారు. అక్కడ చికిత్స పొందుతూ ఈరోజు తెల్లవారుజామున అనురాధ మృతి చెందింది. శవాన్ని ఎదులాబాద్ లోని ఇంటికి తరలించగా భర్త శ్రీనివాస్, కూతురు మానస వెంట రాలేదు. దీంతో అనుమానించిన అనురాధ సోదరుడు కాలేరు నర్సింగ్ రావు ఇంట్లోకి వెళ్లి చూడగా వస్తువులు, ఫర్నిచర్ చిందర వందర పడి ఉండడంతో గొడవ చేసి గాయపరిచినట్లు నిర్ధారణకు వచ్చి పోలీసులకు ఫిర్యాదు చేశాడు. భర్త శ్రీనివాస్ దాడి చేసి హత్యకు పాల్పడినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు.

అర్హత లేకున్నా.. రూ.40కోట్ల పనులు ..!!

నకిలీ లైసెన్స్ ఉన్న కాంట్రాక్టర్‌పై సమగ్ర విచారణ జరపండి

సిటీబ్యూరో, ఫిబ్రవరి 3 (నమస్తే తెలంగాణ) : నకిలీ లైసెన్స్‌తో కోట్లాది రూపాయల పనులు దక్కించుకుని జీహెచ్‌ఎంసీ ఖజానాకు భారీగా కన్నం వేసిన కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకోవాలని కోరుతూ బ్యాక్‌వర్డ్ క్లాసెస్ కాంట్రాక్టర్స్ అసోసియేషన్ నేతలు సోమవారం జీహెచ్‌ఎంసీ కమిషనర్ ఇలంబర్తిని ప్రజావాణి వేదికగా ఫిర్యాదు చేశారు. అర్హత లేకుండా రూ. 40కోట్ల వరకు పనులు తీసుకుని రూ.కోట్లు సంపాదించారని పేర్కొన్నారు. ఎస్‌ఆర్‌ఎస్ కన్‌స్ట్రక్షన్ పనులపై పూర్తి స్థాయి విచారణ జరపాలని ఈ సందర్భంగా కమిషనర్‌ను కాంట్రాక్టర్లు కోరారు. బిల్లులు చెల్లించే అకౌంట్స్ విభాగంతో పాటు ఈ పనులకు అనుమతులు ఇచ్చిన అధికారులపై విచారణ జరపాలని విజ్ఞప్తి చేశారు. ఫిర్యాదును స్వీకరించిన కమిషనర్ సీఈ భాస్కర్‌రెడ్డికి విచారణ బాధ్యతలు అప్పగించారు.

ప్రకటన

భాగ్యనగర్ కో-ఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ లిమిటెడ్

(T.A. No. 154/61)

2025 మార్చి, 16 ఆదివారం ఉదయం 10.00 గంటలకు భాగ్యనగర్ కో-ఆపరేటివ్ హౌసింగ్ సొసైటీవారు వార్షిక సర్వసభ్య సమావేశాన్ని నిర్వహిస్తున్నాము. సభ్యులు తప్పనిసరిగా హాజరు కావాలని కోరుతున్నాము.

చైర్మన్
పర్సన్-ఇన్‌ఛార్జ్ కమిటీ

పోక్సో దర్యాప్తులు.. మరింత వేగం

చక్కటి ఫలితాలనిస్తున్న అండర్ ఇన్వెస్టిగేషన్ మేళాలు

సాక్ష్యాల సేకరణలో ముందు వరుసలో రాచకొండ

గత పది రోజుల్లో వెలువడిన కొన్ని శిక్షలు

సిటీబ్యూరో, మార్చి 3 (నమస్తే తెలంగాణ): పోక్సో కేసుల్లో నిందితులకు రాచకొండలో వేగంగా శిక్షలు పడుతున్నాయి. రెండుమూడేళ్ల క్రితం నమోదైన కేసులలో న్యాయస్థానాలు తుది తీర్పులు వెలువరుస్తున్నాయి. చేసిన నేరానికి నిందితులకు కఠిన శిక్షలు న్యాయస్థానాలు విధిస్తున్నాయి. నేరాలలో నిందితులకు శిక్షలు పడడంలో రాచకొండ కమిషనరేట్ రాష్ట్రంలోనే మొదటి వరుసలో ఉంది. గత బీఆర్ఎస్ పాలనలో కేసుల దర్యాప్తుపై యూఐ(అండర్ ఇన్వెస్టిగేషన్) మేళాలు నిర్వహిస్తూ కేసుల దర్యాప్తును వేగంగా చేయడానికి పునాదులు వేశారు. కేసులను వేగంగా దర్యాప్తు చేసి సాక్ష్యాధారాలను కోర్టుకు సమర్పించి నేరం చేసిన వారికి పక్కగా శిక్షలు పడే విధంగా చేయాలని అధికారులు సిబ్బందికి దిశా నిర్దేశం చేస్తూ వచ్చారు. ఇలా చేస్తూ కేసుల దర్యాప్తులో ప్రతిభ కనబర్చిన అధికారులు, సిబ్బందిని ఉన్నతాధికారులు ప్రోత్సహిస్తూ వచ్చారు. ఇలా చేయడంతో గత నాలుగేండ్ల నుంచి రాచకొండ కమిషనరేట్‌లో శిక్షల శాతం క్రమంగా పెరుగుతూ వస్తున్నది.. ఇందులో భాగంగా పోక్సో కేసులలోను నేరస్తులకు శిక్షలు వేగంగా పడే విధంగా దర్యాప్తులు పూర్తి చేస్తున్నారు. ఇలా కేసులను వేగంగా దర్యాప్తు చేయడంతో న్యాయస్థానాలు కూడా ఆయా కేసులను వేగంగా పాస్ట్ ట్రాక్ కోర్టులలో తీర్పులు వెలువరుస్తున్నాయి.

- చైతన్యపురి పోలీస్‌స్టేషనప్ పరిధిలోని పాఠశాలలో అటెండర్‌గా పనిచేస్తున్న ఒక వ్యక్తి మాయ మాటలతో ఒక మైనర్ బాలికను ఆడుకుందామని పిలిచి లైంగిక దాడికి పాల్పడ్డాడు. దీనిపై 2022లో పోలీసులు పోక్సో చట్టం కింద కేసు నమోదు చేసి దర్యాప్తు జరిపి చార్జిషీట్‌ను దాఖలు చేశారు. నిందితుడు వెలిశాల సుధాకర్‌కు రంగారెడ్డి జిల్లా ఫ్రాస్ట్ ట్రాక్ కోర్టు ఇటీవల నిందితుడికి 20 ఏండ్ల కఠిన కారాగార శిక్ష. రూ. 25 వేల జరిమాన విధించింది.
- 2019 లో పహాడీ షరీఫ్ పోలీస్‌స్టేషన్ పరిధిలో మైనర్ బాలుడిపై ఒక వ్యక్తి అసహజ రీతిలో లైంగిక దాడి చేయడంతో కేసు నమోదు చేశారు. నిందితుడు మహమ్మద్ ఇద్రీస్‌పై పోలీసులు అభియోగాలు నమోదు చేసి, తగిన ఆధారాలతో కోర్టులో చార్జిషీట్ దాఖలు చేయడంతో ఇటీవల నిందితుడికి పదేండ్ల జైలు శిక్షను విధిస్తూ న్యాయస్థానం తీర్పు చెప్పింది.
- సరూర్‌నగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో కంప్యూటర్ అపరేటర్‌గా పనిచేస్తున్న సుమంత్‌రెడ్డి, ఒక కళాశాలకు చెందిన మైనర్ బాలికతో పరిచయం పెంచుకొని ఆమెతో అసభ్యకరంగా ప్రవర్తించాడు. దీనిపై పోలీసులు 2019లో కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు. తాజాగా న్యాయస్థానం.. నిందితుడికి మూడేళ్ల కఠిన కారాగార శిక్ష విధిస్తూ తీర్పు వెల్లడించింది.

చనిపోయిందా? చంపేశారా?

మలక్‌పేటలో అనుమానాస్పద స్థితిలో వివాహిత మృతి

మలక్ పేట, మార్చి 3(నమస్తే తెలంగాణ): అనుమానాస్పద పరిస్థితుల్లో ఓ వివాహిత మరణించింది. అయితే ఆమెది సహజమరణమేనని భర్త చెబుతుండగా, ఆమెను భర్తే చంపి ఉంటాడని మృతురాలి బంధువులు ఆరోపిస్తున్నారు. చాదర్ ఘాట్ పోలీసులు చెప్పిన వివరాల ప్రకారం.. కరీంనగర్ జిల్లా పరకాలకు చెందిన విజయలక్ష్మి చిన్న కూతురు శిరీష(32) వివాహం నాగర్ కర్నూలు జిల్లా దోమల పెంటకు చెందిన వినయ్‌తో ఆరేండ్ల క్రితం జరిగింది. వీరికి ప్రస్తుతం ప్రిన్సి (2)అనే కూతురు ఉంది. ప్రస్తుతం శిరీష కుటుంబం జమునా టవర్స్ లోని ఫ్లాట్ నెంబర్ 106 లో నివాసం ఉంటున్నారు. ఆదివారం రాత్రి శిరీషకు ఛాతిలో నొప్పి రావడంతో భర్త వినయ్ సమీపంలో ని ఓ హాస్పిటల్ కు తరలించాడు. పరీక్షించిన వైద్యులు అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించడంతో విషయాన్ని మృతురాలి కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. తాము వచ్చేంతవరకు ఆగాలని శిరీష మేనమామ మధుకర్ ఫోన్ చేసి చెప్పినా వినయ్ ఇదేమీ పట్టించుకోకుండా దోమల పెంటకు బయలుదేరాడు.కాగా, మధుకర్ అంబులెన్స్ డ్రైవర్ కి ఫోన్ చేసి పోలీసులకు సమాచారం అందించాలని తెలిపారు. దాంతో అతను పోలీసులకు సమాచారం అందించగా, చాదర్ ఘాట్ పోలీసులు అంబులెన్స్‌ను వెనక్కి రప్పించారు. శిరీష కుటుంబసభ్యుల నుంచి ఫిర్యాదును స్వీకరించిన పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. పోస్టుమార్టం నిమిత్తం శిరీష మృతదేహాన్ని ఉస్మానియా మార్చురీకి తరలించారు. పోస్టు మార్టం అనంతరం మృతురాలి కుటుంబ సభ్యులకు అప్పగించారు. శిరీష మృతదేహంపై గాయాలున్నాయని, ఆమె ఊపిరాడక చనిపోయినట్లు డాక్టర్లు చెబుతున్నారని మధుకర్ ఆరోపిస్తున్నారు. కాగా హత్యా, సహజ మరణమా అన్నది పోస్టు మార్టం నివేదిక వచ్చిన తర్వాత తెలుస్తుందని ఎస్సై రవి రాజ్ తెలిపారు.

ఆదివారంలోగా హోర్డింగులు తొలగించండి!

లేకుంటే మేమే తొలగిస్తాం..

యాడ్ ఏజెన్సీలకు డెడ్‌లైన్ విధించిన హైడ్రా

సిటీబ్యూరో, మార్చ్3 (నమస్తే తెలంగాణ): అనుమతులు లేని అడ్వర్టైజ్‌మెంట్ హోర్డింగులను ఈనెల 9లోగా తొలగించాలని, లేకుంటే తామే తొలగిస్తామంటూ హైడ్రా కమిషనర్ రంగనాథ్ యాడ్ ఏజెన్సీ నిర్వాహకులకు చెప్పారు. బుద్ధభవన్‌లోని హైడ్రా కార్యాలయంలో తనను కలిసిన యాడ్ ఏజెన్సీ నిర్వాహకులతో రంగనాథ్ సమావేశమయ్యారు. ఆదివారం బాలానగర్ చౌరస్తాలో హోర్డింగులను తొలగించడానికి వచ్చిన హైడ్రా బృందాన్ని వెనక్కు పంపిన తెలంగాణ ఔట్‌డోర్ మీడియా అసోసియేషన్ ప్రతినిధులు సోమవారం రంగనాథ్‌ను కలిసి తమ వద్ద హోర్డింగులను ఎందుకు తొలగిస్తున్నారంటూ ప్రశ్నించారు. మూడు నెలలుగా ఈ అంశంపై మాట్లాడుతున్నామని, పలుసార్లు మున్సిపల్ కమిషనర్లు, యాడ్ ఏజెన్సీల ప్రతినిధులతో కూడా సమావేశమై చర్చించిన విషయాన్ని రంగనాథ్ చెబుతూ వారి సమస్యలను విన్నారు. 2022-23 ఆర్థిక సంవత్సరానికి చెల్లించాల్సిన రుసుము గడువు 2024 మార్చ్ 31 వరకు ఉందని.. ఈలోగా గత సంవత్సరం ప్రభుత్వం కొత్త విధానాన్ని రూపొందిస్తామని చెప్పడంతో రెన్యువల్స్ ఆగిపోయాయని, దీంతో 2022-23 ఆర్థిక సంవత్సరానికి చెల్లించాల్సిన ఫీజులు కూడా చెల్లించలేకపోయామని ఏజెన్సీల నిర్వాహకులు రంగనాథ్‌కు చెప్పారు. ఈ నేపథ్యంలో 2023 మార్చ్ 31 వరకు చెల్లింపులు చేసిన హోర్డింగుల విషయంలో ప్రభుత్వం ఒక నిర్ణయం తీసుకునే వరకు ఆ హోర్డింగులను తొలగించబోమని, ఈ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని రంగనాథ్ తెలిపారు. వాస్తవానికి అడ్వర్టైజ్‌మెంట్ హోర్డింగుల ద్వారా ప్రభుత్వానికి వందల కోట్ల ఆదాయం రావలసి ఉన్నా.. ప్రస్తుతం రూ.20 నుంచి రూ.30కోట్లు మాత్రమే వస్తున్నదని చెప్పారు. అక్రమ హోర్డింగుల విషయంలో హైడ్రా ఎలాంటి మినహాయింపు ఇవ్వమని, ఖచ్చితంగా హైడ్రా వాటిని తొలగిస్తుందని రంగనాథ్ పేర్కొన్నారు.

హైడ్రా ప్రజావాణికి 49 ఫిర్యాదులు

సోమవారం బుద్ధభవన్‌లోని హైడ్రా కార్యాలయంలో ప్రజావాణిలో 49 ఫిర్యాదులందాయి ఇందులో ఎక్కువగా నగరశివార్లలోని లేఔట్లకు సంబంధించినవే ఉన్నాయని హైడ్రా ఒక ప్రకటనలో పేర్కొంది. అమ్మినవారే కొన్నిచోట్ల కబ్జాలకు పాల్పడ్డారని కొందరు, పంచాయతీ లేఔట్లను వ్యవసాయ భూములుగా మార్చేసి సాగు చేసుకుంటున్నారని మరి కొందరు ఫిర్యాదు చేశారు.

గోవాలో వైభవంగా వివాహం..

ఆరు నెలలకే బలవన్మరణం

రాయదుర్గంలో సాఫ్ట్ వేర్ ఉద్యోగిని ఆత్మహత్య

శేరిలింగంపల్లి, మార్చి 03: ఉన్నత చదువులు చదివి సాఫ్ట్‌వేర్ ఉద్యోగం చేస్తూ ఏర్పడిన పరిచయం ప్రేమగా మారిన జంట ప్రేమించి, పెద్దలను ఒప్పించి పెళ్లి చేసుకున్నారు. పెళ్లయిన ఆరు నెలలు గడవకముందే ఇద్దరి మధ్య తరచూ గొడవలు ప్రారంభమై తీవ్ర మనస్థాపానికి గురైన భార్య ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకుంది. రాయదుర్గం పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకున్న ఈ సంఘటనకు సంబంధించిన వివరాలు పోలీసుల కథనం ప్రకారం... వికారాబాద్ జిల్లా, తోర్ మామిడి కమలాపురం ప్రాంతానికి చెందిన దేవిక (25) పుణేలో ఎంబిఏ పూర్తి చేసి నగరంలోని ఓ సాఫ్ట్ వేర్ సంస్థలో ఉద్యోగం చేస్తున్నది. ఐఐటి ఖరగ్‌పూర్ లో ఇంజనీరింగ్ పూర్తి చేసిన మంచిర్యాలకు చెందిన సద్గుర్తి సతీష్ చంద్ర కూడా దేవిక పనిచేస్తున్న సాఫ్ట్ వేర్ సంస్థలోనే ఇంజనీర్ గా పనిచేస్తున్నాడు. ఒకే కార్యాలయం కావడంతో దేవిక, సతీష్‌చంద్రల మధ్య పరిచయం ఏర్పడి, ప్రేమగా మారడంతో ఇద్దరు పెళ్లి చేసుకోవాలని నిర్ణయించుకున్నారు. ఇరువైపుల పెద్దలను ఒప్పించి గత ఆగస్టు 23వ తేదీన గోవాలో వైభవంగా వివాహం చేసుకున్నారు. వివాహం అనంతరం భార్య, భర్తలు రాయదుర్గం పరిధిలోని ప్రశాంతిహిల్స్ లో కాపురం పెట్టారు. పెళ్లైన కొద్దిరోజులకే భార్య, భర్తల మధ్య గొడవలు ప్రారంభమయ్యాయి. ఈ మధ్య కాలంలో ఇద్దరి మధ్య తరచూ గొడవలు చోటుచేసుకుంటున్నాయి. ఇదే క్రమంలో ఆదివారం రాత్రి 11 గంటల ప్రాంతంలో దేవిక, సతీష్ చంద్రలు ఇంట్లో గొడవ పడ్డారు. దీంతో మనస్థాపానికి గురైన దేవిక తన గదిలోకి వెళ్లి లోపలి నుంచి గడియ పెట్టుకుంది. శతీష్ చంద్ర సైతం ఇంట్లో నుంచి బయటకు వెళ్లి అర్ధరాత్రి 12 గంటల తరువాత తిరిగి వచ్చాడు. అప్పటికీ దేవిక గది తలుపులు పెట్టి ఉండడంతో తలుపు తట్టి చూడగా, లోపలి నుంచి గడియపెట్టి ఉండడంతో నిద్రపోయిందని భావించి తనగదిలోకి వెళ్లి నిద్రపోయాడు. తెల్లవారు జామున లేచిన సతీష్ చంద్ర మరోసారి దేవిక గది తలుపుతట్టినా స్పందించలేదు. ఉదయం పనిమనిషి వచ్చి తలుపుకొట్టినా దేవిక తలుపు తీయలేదు. మరోవైపు ఉదయం 10 గంటలకు దేవిక ఆఫీసుకు వెళ్లాల్సి ఉండగా, అప్పటికీ తలుపు తీయక పోవడంతో అనుమానం వచ్చిన సతీష్ చంద్ర గది తలుపులు బద్దలుకొట్టి చూడగా, గదిలో ఉన్న సీలింగ్ ఫ్యాన్ కు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకొని కనిపించింది. స్థానికుల ద్వారా సమాచారం అందుకున్న రాయదుర్గం పోలీసులు సంఘటనా స్థలికి చేరుకొని మృతదేహాన్ని స్వాధీనం చేసుకొని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు. ఈమేరకు మృతురాలి తల్లి రామలక్ష్మి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు. కాగా కట్నం కోసం తరచూ శతీష్ చంద్ర వేదించడంతోనే తన కుమార్తె మనస్తాపానికి గురై ఆత్మహత్య చేసుకుందని మృతురాలి తల్లి పోలీసులకు ఫిర్యాదు చేసింది.

హోటల్ ఖాళీ చేయించేందుకు దౌర్జన్యం

బగ్గా హోటల్స్ డైరెక్టర్లపై కేసు నమోదు

బంజారాహిల్స్, మార్చి 3: లీజు వివాదాలు కోర్టులో నడుస్తుండగానే రౌడీల సాయంతో కిరాయిదారులను ఖాళీ చేసేందుకు యత్నించిన ఘటనలో నగరానికి చెందిన ప్రముఖ వ్యాపారులు సత్పాల్ సింగ్ బగ్గా, బల్విందర్‌సింగ్ బగ్గాతో పాటు పలువురిపై బంజారాహిల్స్ పోలీస్‌స్టేషన్‌లో క్రిమినల్ కేసు నమోదయింది. వివరాల్లోకి వెళ్తే.. బంజారాహిల్స్ రోడ్ నెం 4లోని బగ్గాస్ హోటల్‌ను ఐదేళ్ల క్రితం సంస్థ డైరెక్టర్లు సత్పాల్ సింగ్ బగ్గా, బల్విందర్ సింగ్ బగ్గా తదితరులు జూబ్లీహిల్స్ రోడ్ నెం 38కి చెందిన వ్యాపారి సుజాహత్ హుస్సేన్‌కు 2015లో లీజుకు ఇచ్చారు. దీంతో అక్కడ జీఐఎస్ పేరుతో హోటల్ ఏర్పాటయింది. కాగా కొత కొన్నినెలలుగా సుజాహత్ హుస్సేన్‌కు, బగ్గా కుటుంబసభ్యులకు మధ్యన లీజుకు సంబంధించిన వ్యవహారాల్లో వివాదం తలెత్తింది. దీంతో వారిద్దరూ న్యాయస్థానాలను ఆశ్రయించారు. నెల రోజుల క్రితమే హైకోర్టులో సుజాహత్ హుస్సేన్‌ను అనుకూలంగా స్టే వచ్చింది. ఈ నేపథ్యంలో ఆదివారం సుమారు 10మంది వ్యక్తులు ముఖాలకు మాస్కులు ధరించి దౌర్జన్యంగా హోటల్‌లోకి ప్రవేశించారు. హోటల్‌లో ఉన్న కస్టమర్లను, సిబ్బందిని భయభ్రాంతులకు గురిచేస్తూ వెంటనే ఖాళీ చేయాల్సిందిగా బెదిరింపులకు దిగారు. దీంతో తీవ్ర ఉద్రిక్తత చోటు చేసుకుంది. హోటల్ యజమాని సుజాహత్ హుస్సేన్ డయల్ 100కు కాల్ చేయగా బంజారాహిల్స్ పోలీసులు అక్కడికి చేరుకోగా కొంతమంది పారిపోగా ముగ్గురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు. న్యాయస్థానంలో ఉన్న వ్యవహారాన్ని పట్టించుకోకుండా దౌర్జన్యంగా హోటల్‌ను ఖాళీ చేయించేందుకు ప్రయత్నించిన బగ్గాస్ హోటల్ డైరెక్టర్లను సత్పాల్ సింగ్ బగ్గా, బల్విందర్ సింగ్ బగ్గాలతో పాటు అతడి అనుచరులపై చర్యలు తీసుకోవాలంటూ సుజాహత్ హుస్సేన్ బంజారాహిల్స్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఈ మేరకు బీఎన్ఎస్ 329(4), 351(3) రెడ్‌విత్ 3(5) సెక్షన్ల కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

GOLD FINANCE

★మీ బంగారం బ్యాంకుల్లోగానీ, మార్వాడీ షాప్స్, ఏ ఇతర ఫైనాన్స్‌లలో ఉన్నా, మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. Ph: 9100329739. **NT-329213**

★మీ బంగారం మణప్పరం, ముత్తూట్, మార్వాడీ షాప్స్, ఏ ఇతర ఫైనాన్స్‌లో ఉన్నా, మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. 9160077916 స్పాట్ క్యాష్. **NT-330701**

TOURS & TRAVELS

★09/03/25: 8 జ్యోతిర్లింగాలు, 4 ద్వారకలు, సముద్రంలో శివలింగాలు (గుజరాత్); షిర్డీ: 14రో, 23యా; *07/04: రామేశ్వరం, కన్యాకుమారి, అరుణాచలం 23యా, 10రో; *21/05 పూరి, కోణార్క్, గిరిజాదేవి 8రో, 11యా. భాస్కరరావు, Ph: 9848486847. **NT-327495**

OLD AGE HOME

★వృద్ధులు, NRI's విలాసవంతమైన గదులు, లిఫ్ట్, మేడిపల్లి. దీర్ఘకాలిక మంచాన ఉన్న వారికి 24/7 మెడికల్ సర్వీసెస్, ఉప్పల్ & ECIL - కీసర రోడ్, వీర్వాల్ 'X' రోడ్, భోజన వసతితో. సంప్ర: 7981467036, 9391039990, 9949520296. **NT-329032**

WATER PROOFING

★శ్రీ సాయి భవానీ వాటర్ ప్రూఫింగ్: సీలింగ్, సైడ్‌వాల్స్, టెర్రస్, సీలింగ్, వాటర్ ట్యాంక్, సంపు, బాత్‌రూమ్స్, ఎటువంటి లీకేజైనా 10 సంవత్సరాల వారంటీతో చేయబడును. 9948270898. **NT-329018**

MULTIPLE EARNINGS

★Learn & Earn Training 4 Girls, Women, Boys, Men @ Your Free Time with Instant Profits in Gold, Currencies (All Countries), Lands (Flats, Villas, Shops, Hotels), Trading (O2C), SMS / Call: 8919835672. **NT-327481**

RENTAL

★Luxurious 2550 Sft. 3BHK Fully Furnished Flat for Rent @ Rd.No. 36, Near Metro Piller 1679, Jubilee Hills, 4 A/Cs, 4 Geysers, 2 Car Parkings. Ph: 9246157358, 9908768148. **NT-330582**

PLOT FOR SALE

★మీ పిల్లల బంగారు భవిష్యత్తు కొరకు... 1 లక్షకే 121 చ।। గజాల ప్లాటు నారాయణఖేడ్‌లో మామిడి, జామ, బత్తాయి మొక్కలతో EMI కలదు. Cont: 8500664291. **NT-330703**

★శ్రీశైలం హైవే ఫ్యూచర్ సిటీ, ఫస్ట్‌గా డెవలప్‌మెంట్ చెందుతున్న హైవే దగ్గర 8 లక్షలకే 200 గజాల ప్లాట్. సంప్ర।। 9396882299. **NT-329051**

★ఘట్‌కేసర్ @ ఔషాపూర్, AIIMS హాస్పిటల్ మరియు బీబీ నగర్ వద్ద HMDA Plots & కమర్షియల్ Plots గజం: 12,999/- రూపాయలకు కలవు. Ph: 9704695889. **NT-330555**

WANTED

jobs Apply Now!

★సొంత కారు ఉండి, HMDA & RERA & అపార్ట్‌మెంట్స్ & ఓపెన్ ప్లాట్స్ సేల్స్ చేయుటకు అనుభవం కలిగిన SMMS / AGMS / DGMS / GMS కావలెను. 7981217883. **NT-329207**

★అర్జెంట్‌గా సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. రూమ్ + మీల్స్ ఫ్రీ. మంచి జీతం కలదు. సంప్రదించండి: 9030001313, 9392663777, 9246663777. **NT-329214**

CHANGE OF NAME

★I, YALALA LAKSHMI PRASANNA (New Name), D/o. M.Hanumaiah, W/o. Yalala Shiva Rama Krishna, R/o. 4-1-59/1/F/1, Ratan Nagar, Near Old Hunman Temple, Attapur, Dist: Ranga Reddy, T.G-500 048, Ph: 9866126037, have Changed My Name from MANGALI SARALA (Old Name) to YALALA LAKSHMI PRASANNA (New Name), D/o. Hanumaiah for all purposes. **NT-330704**

★I, SANAAH MUSHTAQ AHMED SHAIKH, W/o. Syed Zaheer Ahmed, R/o. LIG-36, Dream Avenue, Gaganpahad, Rajendra Nagar, TG-52, has Changed My Name as "SYED SANAAH ZAHEER". **NT-00005**

★I, RAJESH SARAF, S/o. Ghanshyam Prasad Saraf, R/o. Flat 317, Sreevari Vihar, Road 3, Manikanta Colony, Old Bowenpally, Tirumalagiri, Hyderabad-500 011, have Changed My Name to RAJESH KUMAR SARAF for all purposes. **NT-13394**

CHANGE OF NAME

★I, SUMEDHA GOPALKRISHNA, D/o. Gopalkrishna Shanmugam, Residing at Plot No. 252, Road No. 78, Jubilee Hills, Hyderabad-500 096, Telangana State. I have Changed My Name from SUMEDHA AMITESH to SUMEDHA GOPALKRISHNA. **NT-329215**

★I, BIRUDURAJU SUPRIYA, R/o. Flat No. SF1, 2nd Floor, Lavakusa Residency, Road No. 2, Banjara Hills, Hyd-34. Mother of TANISHKA wants to Change My Daughter Name as TANISHKA MAJARABAD VIJAY according to her Aadhar Card & Birth Certificate in all Records. **NT-330591**

★I, JAMINDAR TEJASHWINI, W/o. Seelam Veera Suresh Krishna, R/o. Flat No. 207, SVS and JD Residency, Indira Nagar, Beside D-Mart, Ramanthapur, Amberpet, Hyderabad, T.S. I have Changed My Daughter Name from SEELAM THANISHKA to SEELAM THANISHKA AARYA. **NT-330592**

★I, NAVIRI NAGARAJU, S/o. Naviri Narsinga Rao, R/o. Plot No. 22, New Veda Vidya Nagar, Munuganoor, Hayathnagar, R.R. Dist., TG, has Changed My Name from NAVEENA NAGARAJU, S/o. N.Narasingarao to NAVIRI NAGARAJU, S/o. Naviri Narsinga Rao as per Astrology / Numerology. **NT-331008**

LOST

★I, VANI DUDALA, W/o. D.Sridhar Babu, R/o. Flat No. G3, Srinivasa Vihar, Rukminipuri Colony, A.S.Rao Nagar, Hyd. I Lost My Orginal Sale Deed 1195/2001, SRO Chikkadpally, Hyd., I was traveling on 01-03-2025 Medipally to A.S.Rao Nagar, I Lost My Document. If anyone found, please Call: 77802 02310. **NT-329216**

★I, DHARMAPURI KAMAL PRAKASH, S/o. Late Dharmapuri Purshotham Rao, R/o. Plot No. 34, Gruhalakshmi Colony, Kakaguda, Hyderabad-15, has Lost My Original Passport No: Y4099050, while disposal of Newspapers / scrap on 2-3-2024. If anyone found, pls. Cont: +91 99082 31588. **NT-331008**

★I, DHARMAPURI RAMA DEVI, W/o. Dharmapuri Kamal Prakash, R/o. Plot No. 34, Gruhalakshmi Colony, Kakaguda, Hyderabad-15, has Lost My Original Passport No: Y3199981, while disposal of Newspapers / scrap on 2-3-2024. If anyone found, pls. Cont: +91 99082 31588. **NT-331008**

గమనిక

కాసిపైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్రయవిక్రయములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

పోకిరీల్లో మైనర్లే ఎక్కువ

మహిళలు, యువతులతో వికృత చేష్టలు

నిఘా పెట్టి పట్టుకుంటున్న షీటీమ్స్

ఒక్క ఏడాదిలో నాలుగింతలు పెరిగిన నిందితులు

పెంపకం లోపమే కారణమని కౌన్సిలింగ్‌లో వెల్లడి

సిటీబ్యూరో, మార్చ్ 3 (నమస్తే తెలంగాణ): ఇటీవల నుమాయిష్‌లో బోరబండకు చెందిన ఇద్దరు విద్యార్థులు యువతులను తాకేందుకు ప్రయత్నించడం, కొందరితో వెకిలిచేష్టలు వేస్తూ వారిని సతాయించారు. ఎవరూ గమనించడం లేదంటూ అసహ్యంగా వ్యవహరించారు. వీరిని గమనించిన షీటీమ్స్ పోలీసులు అదుపులోకి తీసుకుని కౌన్సిలింగ్ ఇచ్చి తల్లిదండ్రులకు అప్పగించారు.

☞ సికింద్రాబాద్ స్టేషన్‌కు సమీపంలోని ఒక కాలనీలో వివాహిత అక్కడ షాపింగ్ మాల్